23

# ఇద్దరు "ఆదాములు"[1]

## (5:12-17 పరిశీలించడం)

రోమా 5:12-21లో, పౌలు ఆదామును క్రీస్తును పోల్చి తారతమ్యం చూపాడు. ముందుగా, కొరింథీయులకు వ్రాసిన పత్రికలో ఈలాగే పోల్చడం/తారతమ్యం తెలపడం చేశాడు:

> మనుష్యుని ద్వారా మరణము వచ్చెను గనుక మనుష్యుని ద్వారానే మృతుల పునరుత్థానమును కలిగెను. ఆదామునందు అందరు ఏలాగు మృతిపొందుచున్నారో, ఆలాగుననే క్రీస్తునందు అందరు బ్రదికింపబడుదురు (1 కొరింథీయులకు 15:21, 22).
>
> ఇందు విషయమై, "ఆదామను మొదటి మనుష్యుడు జీవించు ప్రాణి ఆయెనని" వ్రాయబడియున్నది. కడపటి ఆదాము జీవింపచేయు ఆత్మ ఆయెను (1 కొరింథీయులకు 15:45).
>
> మొదటి మనుష్యుడు భూ సంబంధియై మంటినుండి పుట్టినవాడు, రెండవ మనుష్యుడు పరలోకమునుండి వచ్చినవాడు (1 కొరింథీయులకు 15:47).
>
> మరియు మనము మంటినుండి పుట్టినవాని పోలికను ధరించిన ప్రకారము పరలోక సంబంధి పోలికయు ధరింతుము (1 కొరింథీయులకు 15:49).

శిక్ష విధింపబడడానికి జోగిపోయే భూ సంబంధమైన కుటుంబానికి మొదటి ఆదాము శిరస్సై యున్నట్టున్నూ, "కడపటి ఆదాము" (క్రీస్తు) జీవమునకు నిర్దేశింపబడిన (సంఘమనే) ఆత్మ సంబంధమైన కుటుంబానికి శిరస్సైయున్నట్టు పౌలు చిత్రించాడు.

రోమా 5లో ఆదాముకు, క్రీస్తుకు మధ్య పౌలు యొక్క పోలికలను/తారతమ్యాలను ఈ పాఠంలో వివరంగా చదువుదాం. మొదటి ఆదాము, "కడపటి ఆదాములకు" సంబంధించిన పదజాలాన్ని 1 కొరింథీయులకు 15నుండి అప్పు తెచ్చుకుందాం. గత పాఠంలో గుర్తించినట్టే, వివాదాస్పదమైన ఈ లేఖన భాగపు వచనాల్లోని పాయింటును అర్థం చేసికొనడం అంత సులభం కాదు. ఈ మూల వాక్యంలోని సాధ్యమైన వివరణ యిస్తాను. ప్రార్థన పూర్వకంగా ఈ లేఖన భాగాన్ని చదివి, నీ సొంత తీర్మానాలకు వచ్చేయి.

## ఇద్దరు "ఆదాములు" పరిచయం చేయబడ్డారు (5:12-14)

"ఇట్లుండగా" అనే తొలి మాటతోనే వివాదం ఆరంభమౌతుంది (12ఎ వచనం). "ఇట్లుండగా" అనే పదం ముందుగా జరిగినదానితో దీన్ని కలుపుతుంది – అయితే సంబంధమేమి? ఈ లేఖన భాగాన్ని కొందరు ముందు వచనంతో కలుపుతారు (11 వచనం) లేదా ముందు భాగంతో (1–11 వచనాలు) కలుపుతారు. ఒక విధంగా, మన మూల వాక్యము గత నాలుగు అధ్యాయాలను సంగ్రహం చేస్తున్నట్టు నమ్ముతారు. ఉదాహరణకు, ఈ పత్రికలోని మొదటి రెండు అంశాలు (శిక్ష విధించుట) "నేరస్థాపన చేయుట" (1:18–3:20) మరియు "నీతిమంతులుగా తీర్చుటగా" (3:21–5:21) గుర్తిస్తారు. ఈ రెండింటికి మూలమైన వివరాలు 5:12–21లో ఉన్నట్టు తెలుపుతారు. 16వ వచనంలో మనం యిలా చదువుతాం, "మరియు పాపము చేసిన [ఆదామను] యొకనివలన *శిక్షావిధి* కలిగినట్టు ఆ దానము కలుగలేదు. ఏలయనగా తీర్పు ఒక్క అపరాధ మూలముగా వచ్చినదై శిక్షావిధికి కారణమాయెను; కృపావరమైతే అనేకమైన అపరాధముల మూలముగా వచ్చినదై మనుష్యులు *నీతిమంతులుగా తీర్చబడుటకు* కారణమాయెను" (నొక్కి చెప్పింది నాది).

12నుండి 21 వచనాలవరకు గల నా ప్రియమైన వివరణ Chrysostom (క్రీ.శ. c. 347–407)న ఆది క్రైస్తవ రచయితలచే యివ్వబడిన దానితో ఏకీభవిస్తుంది. పౌలు తిరిగి మరొక యూదుల ఆక్షేపణను ఎదురు చూచినట్టు అతడు చెప్పాడు – ఈసారి అతని ఉపదేశానికి వ్యతిరేకంగా, అంటే, యేసు మరణము యూదులకు, అన్యజనులకు రక్షణ లభ్యమయ్యేలా చేసింది అనేదానికి (3:22 చూడు) వ్యతిరేకంగా, " 'క్రీస్తు అనే ఒకరి ద్వారా లోకం ఎలా రక్షింపబడుతుంది?' అని ఒక యూదుడు నీతో చెప్పినప్పుడు, నీవు అతనితో ఏమనవచ్చునంటే 'ఆదాము అను ఒకని అవిధేయతవలన లోకము శిక్షావిధికి కారణమయ్యింది?' " అని అన్నట్టు Chrysostom వ్రాశాడు.[2] ఒక మనిషి (ఆదాము) యొక్క ఒక కార్యమును బట్టి లోకమునకు శిక్షావిధి కలిగిందన్న విషయాన్ని యూదుడు అంగీకరిస్తాడు. ఆలాగైతే, (క్రీస్తు) అను ఒక మనుష్యుని ఒక్క కార్యమువలన విజయము వచ్చిందని పౌలు సూచించాడు.

### మొదటి ఆదాము పరిచయం చేయబడ్డాడు

ముందు మాటలతో దీనికి సంబంధం ఏమి ఉన్నా, పౌలు తన చర్చను ఈ ప్రతిపాదనతో ఆరంభించాడు: "ఇట్లుండగా ఒక మనుష్యుని ద్వారా పాపము … ఎలాగు ప్రవేశించెనో" (12ఎ వచనం). ఆ "ఒక మనుష్యుడు" ఆదాము (14 వచనం చూడు).[3] తినవద్దన్న పండ్లను మొదట తిన్నది హవ్వ అనియు, ఆ తరువాతనే ఆదాము తిన్నాడనియు పౌలుకు తెలుసు (ఆదికాండము 3:6). అయినప్పటికి, కుటుంబపు యజమానిగా ఆదాము (ఎఫెసీయులకు 5:23ఎ చూడు), పాపమునకు బాధ్యుడుగా ఎంచబడ్డాడు. ఆ వృక్ష ఫలములు తినవద్దన్న ఆజ్ఞ తొలిగా ఆదాముకు యివ్వబడింది (ఆదికాండము 2:15–17). హవ్వవలె కాక, ఆదాము తొలుత మోసపరచబడలేదు; ఫలితాలు తేటగా గ్రహించియే

అతడు (మసలుకొన్నాడు) నడుచుకొన్నాడు (1 తిమోతి 2:14).

ఆదాము అవిధేయత యొక్క ఒక పరిణామం "పాపం లోకంలో ప్రవేశించడం." ఆదాము పాపమునకు ముందు పాపముంది – దేవదూతలు పాపం చేశారని పేతురు వ్రాశాడు (2 పేతురు 2:4) – కాని "భూమి" అని మనం పిలిచే నూతనంగా సృజింపబడిన లోకంలోని ఆదాము అతిక్రమము పరిచయం చేయబడింది.

రెండవ ఫలితము "పాపము ద్వారా" "మరణము" లోకంలో ప్రవేశించింది (12బి వచనం). "మరణము" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం *thanatos*. రోమా పత్రికలో ఈ పదము యొక్క రూపాలను దాదాపు 30 సార్లు పౌలు ఉపయోగించాడు. "వేరు చేయబడుట" *thanatos* అనే భావన ఈ పదంలో గుప్తమైయుంది. భౌతిక మరణము అంటే "శరీరమునుండి ఆత్మ వేరవ్వడం" (యాకోబు 2:26ఎ చూడు). ఆత్మ సంబంధమైన మరణము "దేవునినుండి నరుడు వేరుచేయబడడం"[4] (యెషయా 59:1, 2; ఎఫెసీయులకు 2:1; 1 తిమోతి 5:6 చూడు). దుష్టులు "ప్రభువు సముఖమునుండి" శాశ్వతంగా వేరుచేయబడినప్పుడు (2 థెస్సలొనీకయులకు 1:9), అది "రెండవ మరణం" (ప్రకటన 20:6, 14). (రోమీయులకు తన పత్రికను వ్రాయడంలో, దానికి సంబంధిత భావాలలో "మరణము" అనే పదాన్ని పౌలు ఉపయోగించాడు. ఉదాహరణకు, పాపము విషయం చనిపోవడం [6:2], ధర్మశాస్త్రము విషయములో చనిపోవడాన్ని గూర్చి అతడు మాట్లాడాడు [7:4–6].)

గత పాఠంలో చర్చించబడినట్టే, 12వ వచనంలోని "మరణము" అనే పదాన్ని ఆదాము పాపము లోకమంతటికి తెచ్చిన సమస్త విపత్తును సూచించేదిగా మనం తీసికొందాం. భౌతిక మరణంతో ఆరంభించి మంచి, చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలమును తినినట్టయితే తాను చస్తాడని ఆదాముకు దేవుడు తెలిపాడు (ఆదికాండము 2:17; 3:19 చూడు) – మరియు అతడు చనిపోయాడు (5:5). ఈ భౌతిక మరణము అనే శాపము ఆదాముకు పరిమితి చేయబడలేదు. "మరణము అందరికి సంప్రాప్తమాయెను" అని మూల వాక్యం అంటుంది (12సి వచనం). "సమస్తమును పెదిగి చనిపోనారంభించింది" అని LB అంది. ఒకనాడు నవీన వైద్య శాస్త్రం యొక్క గొప్ప అభివృద్ధిని గూర్చి ఒక సర్జన్ ఉపన్యసించాడు. "కాని" "యింత ఆశ్చర్యమైన అభివృద్ధి జరిగినా, మరణించేవారి సంఖ్య (100%) నూటికి నూరు శాతం ఉంది" అని అన్నాడు.[5]


పైగా, ఆదామువలన వచ్చిన "మరణము" భౌతిక మరణానికే పరిమితి అయ్యింది కాదు. అతని పాపము అతనిని దేవునినుండి వేరు చేసింది (యెషయా 59:1, 2); ఆలాగు అతడు ఆత్మ సంబంధంగా కూడ చనిపోయాడు. పౌలు తన ఆలోచనలలో ఆత్మ సంబంధమైన మరణాన్ని కూడ చేర్చాడు: "అందరును పాపము చేసినందున మరణము అందరికి సంప్రాప్తమాయెను" (12సి వచనం). "అందరు పాపము చేసిరి" అనేది (*pantes hemarton*) 3:23లోని "అందరు పాపము చేసిరి" అనే గ్రీకు పదాలనుండి తర్జుమా చేయబడింది. అదే దృశ్యంలో పౌలు ఈ మాటలు ఉపయోగించాడని యిక్కడ ఊహించి, 12వ వచనం అదే పంథాలో బోధిస్తుంది: "ఆదాము పాపము చేసినప్పుడు ఆత్మ సంబంధమైన, భౌతికమైన రెండు మరణాలు లోకంలోనికి వచ్చాయి.[6] భౌతిక మరణం

అందరికి సంప్రాప్తించింది అందరు[7] పాపము చేసినందున ఆత్మ సంబంధమైన మరణం అందరికి సంప్రాప్తమయ్యింది – ఎందుకంటె అందరు ఆదాము మాదిరిని అనుసరించారు అందరు కూడ పాపం చేశారు."

12వ వచనంలో ఆరంభించిన వాక్యాన్ని పౌలు ముగించలేదు. "పాపము చేసిరి" అనే మాట తరువాత NASB (–) తో సూచించింది. ఇతర తర్జుమాలు దీన్ని వ్యత్యాసమైన విధానాలతో వ్యక్తపరచబడింది. 12వ వచనం తరువాత ASV (: –) పెట్టింది. 13నుండి 17వరకు వచనాలను KJV ( )లో ఉంచింది. 12వ వచనం యొక్క ఆలోచన 18వ వచనంలో తిరిగి ఆరంభమయ్యింది.

వచనం 13 యిలా ఆరంభించబడుతుంది, "ఏలయనగా ధర్మశాస్త్రము వచ్చిన దనుక ..." "ధర్మశాస్త్రము" అనేదానికి ముందు గ్రీకులో definite article ఏమీ లేదు, కాని పౌలు మనస్సులో మోషే ధర్మశాస్త్రమే ఉన్నట్టు విదితమైయుంది (తేటపడుతుంది) (14 వచనం చూడు). గత పాఠాలలో గుర్తించినట్టు, ప్రజలకు చట్టం ఎప్పుడును ఉంది, కాని మోషే ధర్మశాస్త్రం వచ్చేవరకు ప్రజలకు వ్రాయబడిన చట్టం లేదు. తమకు కలిగియున్న భౌతిక చట్టాన్నే ఉల్లంఘించినందున, "పాపము లోకములో ఉంది."

వచనం 13 యిలా కొనసాగింది, "పాపము లోకములో ఉండెను గాని ధర్మశాస్త్రము లేనప్పుడు పాపము ఆరోపింపబడదు." "ఆరోపింపబడలేదు" అనేది అధ్యాయం 4లో "లెక్కింపబడెను" అని అర్థమిచ్చునట్టి గ్రీకు పదంనుండియే తర్జుమా చేయబడింది. "చట్టము లేనప్పుడు పాపము ఒకని లెక్కలో చేర్చబడదు" అని HCSB అంది. వ్రాయబడిన చట్టము రాకముందు జనులు పాపం చేశారు, కాని మోషే ధర్మశాస్త్రం వచ్చేవరకు వారు పాపులుగా లెక్కించబడలేదు అన్నట్టు అది పైకి కన్పిస్తుంది. ఏదియెలాగున్నా, వ్రాయబడిన చట్టం (ధర్మశాస్త్రం) రాకముందు కూడా జనులు పాపం చేసినట్టు పౌలు జాగ్రత్తగా స్థాపించాడు – మరియు వారు తమ పాపమునకు *బాధ్యులుగా ఎంచబడ్డారు* (3:9బి చూడు). మరోసారి పౌలు యొక్క ఆలోచన వివరించబడవలసియున్నట్టు తేటగా కన్పిస్తుంది. దాన్ని చేసే ఒక విధానం యిక్కడ ఉంది: "చట్టం లేనప్పుడు పాపము ఆరోపింపబడలేదు [కాని ప్రతివానికి చట్టముంది – వ్రాయబడని చట్టం]."[8]




సృష్టి ఆరంభంనుండి వ్రాయబడిన చట్టం (ధర్మశాస్త్రం) యియ్యబడేవరకు గల మధ్య కాలంలో గల దేశాలలో మానవాళికి వ్రాయబడిన చట్టం లేకపోయినప్పటికిని, వారు మృతి నొందారు: "ఆదాము మొదలుకొని మోషేవరకు మరణమేలెను" (14ఎ వచనం). నియంతగా మరణం వ్యక్తీకరించ బడింది. తన జనులు మరణించునట్టు శిక్ష

విధించింది. ఈ ప్రతిపాదన భౌతిక, ఆత్మ సంబంధమైన మరణములు రెండింటి విషయం నిజమే. మనకు తెలిసినంతమట్టుకు, ఆదాముకు, మోషేకు మధ్య హనోకు ఒక్కడు భౌతికంగా మరణించలేదు (ఆదికాండము 5:24). ఆత్మ సంబంధమైన మరణానికి సంబంధించి, మినహాయింపులేవీ లేవు. వ్యక్తిగతమైన పాపమును బట్టి, బాధ్యులైన వారందరు ఆత్మ సంబంధంగా మరణించారు. మరణపు ఏలుబడి సార్వత్రికమైనది, మానవజాతి యావత్తును బాధించింది.

ఈ మరణపు ఏలుబడి "ఆదాము[9] చేసిన అతిక్రమమునుబోలి పాపము[10] చేయనివారి మీద కూడ" విస్తరింపజేయబడింది (14బి వచనం). ప్రజలు పాపం చేశారు, కాని "ఆదామువలె ప్రత్యేకముగా యియ్యబడిన దేవుని ఆజ్ఞకు వారు అవిధేయులు కారు" (NLT). ఆదాముకు చెప్పబడినట్టు వారికి చెప్పబడలేదు, "[నీవు మేలుచేయ తప్పిపోయి నట్టయితే] నీవు నిశ్చయముగా చచ్చెదవు" (ఆదికాండము 2:17).[11] అయినా వారు ఆత్మ సంబంధులు గాను – శరీర సంబంధులు గాను చనిపోయారు.

### "కడపటి ఆదాము" పరిచయం చేయబడ్డాడు

ఇప్పటివరకు, మూల వాక్యము విషాదకరమైన పటాన్ని చిత్రించింది. మొదటి ఆదాము యొక్క పాపము మానవ జాతికి విపత్తు తెచ్చిపెట్టింది – కాని నిరీక్షణకు సంబంధించిన ఒక నోట్ పౌలు ప్రవేశపెట్టడానికి సిద్ధంగా ఉన్నాడు. వచనం 14సి లో అతడు "కడపటి ఆదామును" పరిచయం చేశాడు: "ఆదాము రాబోవువానికి గురుతై యుండెను." "రాబోవువాడని చెప్పబడింది" క్రీస్తును గూర్చియనుకో. పాత నిబంధన పాత్రలలో ఆదాము మాత్రమే క్రీస్తుకు "గురుతై" ఉన్నట్టు సూచించబడ్డాడు.[12]

గురుతు "type" అనేది *tupos* అనే పదంనుండి వచ్చింది. *Tupos* ("గుద్దు" లేక "కొట్టుటను" సూచిస్తుంది) కొట్టుటవలన లేక గుద్దుటవలన ఒక అచ్చు గుద్దునట్టి రూపాన్ని ఏర్పరచుతుంది.[13] ప్రభుత్వపు అధికారి డాక్యుమెంట్‌కు స్టాంపు (ముద్ర) వేసినట్టుంది.[14] స్టాంపు ఒక "టైపుగాను" దానినుండి పడే ముద్ర "యాంటి టైప్‌గాను" పేపరు మీద పడుతుంది. పౌలు పోలిక/తారతమ్యాన్ని చూపుటలో ఆదాము "టైపుగాను," క్రీస్తు "యాంటి టైపుగాను" ఉన్నారు.

అధికారిక రబ్బరు స్టాంపు, అది చేసే ముద్రను గూర్చి ఆలోచించు. కొన్ని విధానాలలో, ముద్ర ముద్రించబడేది *ఒకే విధంగా* ఉంటాయి. ఉదాహరణకు, ఈ క్రింది విధంగా చెప్పడానికి అధికారి స్టాంపు ఉపయోగించాడని ఊహించు:

కాదనెను!

పై స్టాంపు క్రింద చూపబడిన దానివలె ముద్ర వేయదు:

ఆమోదించెను!

కొన్ని విధానాలలో స్టాంపు ముద్ర ఒకే విధంగా ఉంటాయి, కొన్ని విధానాలలో ఆదాము, క్రీస్తు ఒకే విధంగా ఉంటారు. ఇద్దరును "నాయకులుగా" ఆలోచింపబడవచ్చు: మానవ కుటుంబానికి ఆదాము భౌతిక నాయకుడుగా ఉన్నాడు, క్రీస్తు దేవుని కుటుంబమైన (సంఘానికి శిరస్సైయున్నారు; 1 తిమోతి 3:15). మానవజాతి యావత్తు మీద తన ప్రభావాన్ని కనుపరచే ఒక్కొక్క కార్యాన్ని వారిద్దరు చేశారు: తోటలో ఆదాము పాపము, సిలువపై క్రీస్తు మరణము.

ఏదియెలాగున్నా, యితర విషయాలలో పోలిక (type) చిహ్నము (anti-type) దృష్టాంతము తిప్పివేయబడిన ముద్రలా ఉంటుంది. ప్రభుత్వపు అధికారిక ముద్ర ఉదాహరణకు తిరిగి వచ్చి, పేపరు మీద ముద్ర ఎలా ఉంటుందో ఊహించు:

కాదనెను!

అనే ముద్ర అది వేసియున్నట్టయితే, ఆ రబ్బరు స్టాంపు యిలా చేయబడియుంటుంది:



మూల వాక్యం గుండా మనం వెళ్లేటప్పుడు, ఈ ఉదాహరణను మనస్సులో ఉంచుకో. ఆదాము క్రీస్తు అనేవారు ఏ విధంగా ఒకటైయున్నారో, ఎలా వ్యత్యాసమైయున్నారో కూడ పౌలు సూచించాడు.

"మాదిరి" (NIV), "ఉదాహరణ," "రూపము" (KJV), "ఛ్చాయారూపము" (NEB చూడు) వంటి పలు విధాలైన మాటలు అనే భావన వ్యక్తపరచుతుంది. 14వ వచనపు అంతం మీద Eugene Peterson యిలా కామెంట్ చేశాడు: "ఆదాము, దానిలోనుండి మనలను వెలుపలికి తెచ్చువానిని సూచిస్తూ అందులోనికి మనలను తీసికొనిపోయాడు" (MSG).

## ఇద్దరు "ఆదాములు" తారతమ్యం చేయబడ్డారు (5:15-17)

ఆదాము, క్రీస్తు అనే యిద్దరు ఎలా పోలియున్నారో మొదటిగా పౌలు వివరిస్తాడని మనం ఎదురు చూడవచ్చు గాని వారిద్దరు ఎలా *వ్యత్యాసంగా* ఉన్నారో దాన్ని పౌలు మొదట వివరించాడు. మొదటి మూడు వచనాల గుండా చూడు. "వలె గాక," "మరి యెక్కువగా," మరియు "మరోవైపు" వంటి పదాలను పౌలు వాడి తారతమ్యాన్ని చూపాడు. "ఆదాము రాబోవువానికి గురుతైయుండెను" అనగానే ప్రతి విషయములో వారిద్దరు ఒకటైయున్నట్టు తన పాఠకులు భావిస్తారేమోనని పౌలు వెంటనే తారతమ్యాలను చూపసాగాడు.

**ఆ రెండు కార్యాలు వ్యత్యాసమైనవి**

ఆదాము, క్రీస్తు అనేవారి కార్యాలను నిర్వచించడం మీద తారతమ్యం కేంద్రీకరింప బడింది: ఆదాము పాపము క్రీస్తువారి బలి. మొదటి కార్యము యిష్టానుసారముగా నడుచుకొన్నది, రెండవది అహమును మరచినది.

పౌలు యిలా ఆరంభించాడు, "అయితే అపరాధము కలిగినట్టు కృపావరము కలుగలేదు[15]" (15ఎ వచనం). "కృపావరము" *charism*a నుండి తర్జుమా చేయబడినది. "వరము" అనేది "కృపకు" సంబంధించినది (*charis*). "కృపావరము" అనేది చాలునంతకంటె హెచ్చయినది ఎందుకంటె వరము (బహుమానము) అనేది నిర్వచనాన్ని బట్టి పొందేవాడు సంపాదించేది కాదు. (సిలువయందు కేంద్రీకరింపబడిన) దేవుని వరము ఆదాము యొక్క అపరాధము "వంటిది కాదు." "ఆదాము చేసిన తప్పుకు దేవుని కృపా కార్యము అన్ని పరిమాణాలను మించినదైయుంది" అని NEB అంది.

తరువాత, పౌలు తన మనస్సులోనున్న ఒక ఉదాహరణనిచ్చాడు. ఒకవైపు, "ఒకని [ఆదాము] అపరాధమువలన అనేకులు చనిపోయినయెడల" (15బి వచనం). "అనేకులు" అనేదానికి గ్రీకు పదం (*polus*) అంటే "పెద్ద సంఖ్య" అని అర్థం. సందర్భంలో ఎంత పెద్ద సంఖ్య ఆధారపడియుంటుంది. ఈ లేఖన భాగంలో, "అందరు" అనేదానికి ప్రతిగా "అనేకులు" అనే పదం ఉపయోగింపబడింది (18 వచనం చూడు). ఆదాము పాపము యొక్క ఫలితముగా భౌతిక మరణం *అందరికి* సంప్రాప్తమయ్యింది. "ప్రకృతి ఫలితంగా మరణము అందరికి సహజమైపోయింది" (Phillips). మరొక ఫలితము దాని విపత్కర ఫలితాలన్నిటితో పాటు పాపము లోకములోనికి ప్రవేశపెట్టబడింది.

మరోవైపు, "మరి యెక్కువగా దేవుని కృపయు, యేసుక్రీస్తను ఒక మనుష్యుని కృపచేతనైన దానమును, అనేకులకు విస్తరించెను" (15సి వచనం). ఆదాము పాపపు ప్రభావాన్ని దేవుని "వరమైన" యేసు త్రిప్పివేశారు. ప్రజలందరు ("అనేకులు") మృతులలో నుండి లేపబడతారు (యోహాను 5:28, 29). ఏదియెలాగున్నా, దేవుని "వరము" అంతకంటె "మరి ఎక్కువ" చేస్తుంది. జనులు మృతులలోనుండి లేపబడడం మాత్రమే కాదు వారు ఆత్మ సంబంధమైన దేహాలు కూడ ప్రసాదింపబడతారు (1 కొరింథీయులకు 15:44 చూడు). పైగా, నీతిమంతులు "నిత్య జీవాన్ని స్వతంత్రించుకుంటారు" (మత్తయి 19:29). అంతకంటె యింకను ఎక్కువగా, ఆదాముచే పోగొట్టుదాని అంతటికంటె అనంతంగా శ్రేష్ఠమైన పరదైసులో రక్షణ పొందినవారు నివసింపబోతారు (ప్రకటన 21; 22 చూడు). J. W. McGarvey యిలా రాశాడు, "లోకము యొక్క నిరీక్షణ … 'మరి ఎక్కువ' అనే దానియందు నిలిచియుంది."[16]

ఆదాము చేసినదానికి ప్రభువు ఏ విధంగాను పూటపడియుండలేదు; యిదంతా కేవలం కృపావరమే. అందువలన "దేవుని *కృపయు*, యేసుక్రీస్తను ఒక మనుష్యుని *కృపచేతనైన దానమును*" అని పౌలు అన్నాడు (నొక్కి చెప్పింది నాది). "కృప" అనే పదం (రెండుసార్లు వాడబడింది) *charis* నుండి వచ్చింది. "వరము" అనేది *charisma* నుండి రాలేదు. వచనంలో – ముందుసారి అది ఉంది, కాని యిక్కడ [*dorea*] నుండి వచ్చింది, దానికి "ఉచిత బహుమానమని అర్థం."[17] మనం పాయింటును పోగొట్టు

కొనకుండ ఉండడానికి పౌలు పలు విధాలైన మాటలు వాడాడు: మనకొరకు దేవుడు చేసింది వరము దానము ఆయన కృపను వ్యక్తపరచుటయై ఉంది.

**కార్యముల విస్తృతి వ్యత్యాసమయ్యింది**

16వ వచనంలో ఆదాము యొక్క కార్యమునకును, క్రీస్తు వారి యొక్క కార్యమునకును తారతమ్యాన్ని పౌలు ముందుకు కొనిపోయాడు: "మరియు పాపము చేసిన యొకని [ఆదాము] వలన శిక్షావిధి కలిగినట్టు ఆ దానము [*dorea*] కలుగలేదు" (16ఎ వచనం). ఆదాము పాపాన్ని ఎదుర్కొనుటకంటె దేవుని వరము "మరి యెక్కువగా" చేస్తుందని అపొస్తలుడు మరల సూచించాడు.

"ఎందుకంటె ఒకవైపు," "తీర్పు ఒక్క అపరాధమూలముగా [ఆదాము పాపము] వచ్చినదై శిక్షావిధికి కారణమాయెను" అని పౌలు అన్నాడు (16బి వచనం). రోమా పత్రికలో అతడు తరచుగా చేస్తున్నట్టు, పౌలు యిక్కడ కోర్టులో వాడే భాషను ఉపయోగించాడు. "తీర్పు" అనేది *krima* అనే పదమునుండి వచ్చింది – అది "న్యాయ స్థానంవారి తీర్పును" సూచిస్తుంది (McCord). "శిక్షావిధి" అనేది *katakrima* నుండి తర్జుమా చేయబడింది (*krima* యొక్క బలపరచబడిన రూపం) "శిక్షావిధిని సూచిస్తుంది."[18] *Katakrima* న్యాయస్థానంవారి తీర్పునుండి వెలువడింది. భౌతిక మరణముపై ప్రత్యేక ఒత్తిడిని పెట్టి మానవాళిపై వచ్చిన సమస్త కీడును చూపుతోంది.[19] దీనిగూర్చి ఆలోచించు: ఒకే ఒక్క పాపము – పురుషులు, స్త్రీలు, పిల్లలు – జీవించే సమస్తమైనవారి మీదికి భౌతిక మరణం తెచ్చిన సంగతిని ఆలోచించు![20]

"మరొకవైపు," "కృపావరమైతే [*charisma*] అనేకమైన అపరాధముల మూలముగా వచ్చినదై" (16సి వచనం; నొక్కి చెప్పింది నాది). "అనేకమైన అపరాధములు" అనే ప్రయోగంలో గుప్తమైనవాటిని ఒక్క క్షణంపాటు ఆలోచించు. ఒక్క అపరాధమే ఎంతో భయంకరమైనదై మానవజాతిని తాకగలిగినప్పుడు, "అనేకమైన అపరాధములకు" వచ్చే మహా భయంకరత్వాన్ని అంచనా వేయి: మొదటి పాపం తరువాత చేయబడిన కోట్లకు కోట్ల పాపాలు చేయబడుతునే ఉన్నాయి. Moses E. Lard యిలా రాశాడు,

> … ఒక్క పాపానికి మరణశిక్ష తగినదానికంటె ఎక్కువ కాదని ఊహించుతూ … పాప స్వభావము గ్రహింప నశక్యమైనదిగా రూపొందుతుంది. … దాని అపరిమితత్వమెంతో ఏ నరుడును ఊహించలేడు. ఈ రేటు ప్రకారం ఒక 50 ఏండ్ల కాలంలో ఒక వ్యక్తి చేసే పాపాలకు సరిపోయే శిక్షావిధి ఎంతయైయుంటుందో?[21]

ఆ "ఒక్క ప్రాణిని" గతంలో జీవించిన వారందరిని హెచ్చించు – దానితో కూడ నేడు జీవించే 600 కోట్ల మందిని చేర్చు – దానికి ఫలితం మానవ గ్రహింపుకు మించినదై యుంటుంది. అందునుబట్టి ఈ ప్రశ్న అడగబడాలి: దేవుని వరము ఆదాము పాప ప్రభావాన్ని మాత్రమే గాక "అనేకమైన అపరాధములను" కూడ రద్దు చేయగలదై యుంటుందా?

పౌలు యొక్క జవాబు స్థిరముగా అవును అంటుంది. కృపావరము "నీతి

బాహుళ్యముగా" పరిణమించినట్టు అతడన్నాడు (16డి వచనం). మరల, అతడు చట్టపరమైన భాషనే ఉపయోగించాడు. "కృపా కార్యము ... నిర్దోషియనే తీర్పు జారీ చేసింది" అన్నట్టు NEB అంది. మరో మాటల్లో, యేసు ద్వారా, ఆదాము మీదను అతని సంతానం మీదను (ప్రతిపాదించబడిన) ప్రకటింపబడిన న్యాయ స్థాన అభిప్రాయాన్ని తిప్పి వేయడం జరిగింది. భౌతిక మరణం విషయంలో యిది నిజం. మనం యింకా చస్తాం (హెబ్రీయులకు 9:27); అయితే, యేసునుబట్టి, మరణము శాశ్వతమైన స్థితి కాదు (యోహాను 5:28, 29).

ఆత్మ సంబంధమైన మరణం విషయంలోను యిది నిజమైయుంది. దేవుని వరము యొక్క అత్యధికతను మూల వాక్యంలో పౌలు నొక్కి చెప్పాడు. రోమా పత్రికలో, "నీతిమంతులుగా తీర్చబడడాన్ని" (*dikaioma*) సాధారణంగా దేవుని దృష్టిలో సరిగా ఉండడంగా లెక్కించబడుతుంది. ఈ మూల వాక్యంలో, *dikaioma* ఆ వరము యొక్క ఆత్మ సంబంధమైన ఉపయోగాలను నిశ్చయంగా తీర్చుతుంది.[22] McGarvey యిలా రాశాడు,

> మానవ జీవితంలోని చెప్ప నశక్యమైన క్షణాలలో అసంఖ్యాకులగు పాపులు చేసిన అసంఖ్యాకములగు పాపాలను ఎన్ని యుగాలు గతించినా తరుగగొట్టలేనివై యుండగా, ప్రతి పాపము సమకూర్చిన నాశనకరమగు శక్తిని విశ్వాసులకొరకు రద్దు చేయగలదై నందున, క్రీస్తు బలియందు నీతిమంతులుగా తీర్చే శక్తిని ఎవరు అంచనా వేయగలరు?[23]

**కార్యముల ప్రభావం వ్యత్యాసమయింది**


దేవుని వరము యొక్క ఆత్మ సంబంధమైన ప్రభావాన్ని పౌలు తిరిగి 17వ వచనంలో నొక్కి చెప్పుతున్నాడు. "మరణము ఒకని[24] అపరాధమూలమున వచ్చినదై ఆ యొకని ద్వారానే యేలినయెడల" (17ఎ వచనం) [14 వచనం చూడు]. "ఒక్క పాపి ద్వారా మరణము తన ఏలుబడిని స్థాపించుకొన్నది" అని NEB అంది. పౌలు దాని తారతమ్యాన్ని చేశాడు: "కృపాబాహుళ్యమును నీతిదానమును పొందువారు జీవము గలవారై, మరి నిశ్చయముగా యేసుక్రీస్తను ఒకని ద్వారానే యేలుదురు" (17బి వచనం).

వచనం 17లో కనీసం మూడు తారతమ్యాలు వ్యక్తపరచబడ్డాయి లేక గుప్తం చేయబడ్డాయి. మొదటిది, వరము యొక్క ఫలితము, అతిక్రమము యొక్క ఫలితము కంటెను "ఎంతో అధికమైనది." "బాహుళ్యము" అను మాటచేత యిది తిరిగి నొక్కి చెప్పబడింది ("అధిక సరఫరా"; NIrV). "మరి అధికముగా" ఈ ఫలితమును నీతి దానము [*dorea* నుండి] అనే మాటలవలన వ్యక్తపరచబడింది. [*dikaiosune*] నీతి యొక్క. "నీతి," "నీతిమంతులుగా తీర్చబడడం" ఒకే కుటుంబానికి చెందిన పదాలై ఉన్నాయి. దేవుని దృష్టిలో సరియైనట్టు లెక్కించబడడాన్ని అది సూచిస్తుంది.

రెండవ తారతమ్యం గుప్తమైనదైయుంది. ఆదాము అతిక్రమము యొక్క ఒక్క ఫలితం విషయంలో మనం కోరగలిగిందేమియు లేదు: మనం జన్మించితే, భౌతికంగా మనం చస్తాం. (మరణాన్ని తప్పించుకోబోయేవారు ఎవరైనా ఉంటే, క్రీస్తు రాకడవరకు సజీవులైనవారు మాత్రమే సుమా! [1 థెస్సలొనీకయులకు 4:15–17].) ఏదియెలాగున్నా,

దేవుని వరము యొక్క అతి ప్రధాన ఫలితానికి సంబంధించి, నీతిమంతులుగా లెక్కించబడడం జరుగుతుంది. “అందువలన, కృపా బాహుళ్యమును, నీతి దానమును పొందినవారు జీవముగలవారైనట్టు” పౌలు చెప్పాడు (నొక్కి చెప్పింది నాది). ఏ బహుమానమైనా పొందవచ్చు లేదా నిరాకరింపవచ్చు. దేవుని వరమును అంగీకరించిన వారు (“పొందువారు”) (“విశ్వాసమునకు విధేయులగుట ద్వారా” [రోమా 1:5; 16:26]) ఆ వరము యొక్క సంపూర్ణ ఫలితాలను ఉపకారాలను పొందుతారు.

తారతమ్యాల్లో మూడవ పాయింటు ఎదురు చూడబడనిది. 17వ వచనం మొదటి భాగంలో, మరణం ఏలుబడి చేయడాన్ని గూర్చి పౌలు మాట్లాడాడు. మనం ముందుకు సాగగా, క్రీస్తు ద్వారా జీవము ఏలుబడి చేస్తున్నట్టు చదువుతామని మనం ఎదురు చూడవచ్చు. దానికి బదులు, నీతి దానమును పొందినవారు “జీవముగలవారై క్రీస్తు ద్వారానే ఏలుదురు” అని పౌలు అంటున్నాడు. బానిసలు (పాపులు) ఏలిక (మరణము)తో స్థలాలను వాణిజ్యం చేస్తారు!




క్రీస్తు రాజ్యం (సంఘం) లోని భాగంగా యిప్పుడు క్రైస్తవులు “ఏలుదురు” (ప్రకటన 1:6; 5:10 చూడు). నిత్యత్వమంతటిలో క్రీస్తుతో కూడ ఏలుదురు (2 తిమోతి 2:12 చూడు). “జీవము గలవారై” ఏలడానికి సంబంధించి, ప్రభువైన యేసు ప్రతిపాదన మనం జ్ఞాపకం చేయబద్దాం: “గొఱ్ఱెలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితిని” (యోహాను 10:10). ఇప్పుడు క్రీస్తునందు మనకు “జీవముంది” (రోమా 6:4), ఒకనాడు మనము పరలోకములో “నిత్య జీవాన్ని” అనుభవిస్తాం (రోమా 6:23; తీతు 1:2 చూడు).

మరల, ఒక మనుష్యుడు (ఆదాము) దుఃఖాన్ని తేగా, (క్రీస్తు) అను ఒక మనుష్యుడు సంతోషాన్ని తెచ్చాడు: “మరణము ఒకని అపరాధమూలమున వచ్చినదై ఆ యొకని ద్వారానే యేలినయెడల కృపాబాహుళ్యమును నీతిదానమును పొందువారు జీవము గలవారై, మరి నిశ్చయముగా యేసుక్రీస్తను ఒకని ద్వారానే యేలుదురు” (రోమా 5:17).

## ముగింపు

మన తరువాత పాఠంలో, రోమా 5:12-21 పఠనాన్ని మనం ఇద్దరు “ఆదాములను” పోల్చి (18-21 వచనాలు) చూచి ముగించుదాం. కష్టతరమైన ఈ లేఖన భాగపు అభ్యాస సంబంధమైన వర్తింపునుండి స్టడీని ముగించుదాం.

ముగించుతుండగా, మరోసారి యిద్దరు “ఆదాములను” చూద్దాం. మొదటి ఆదాము

శాపాన్ని తెచ్చాడు (ఆదికాండము 5:1–5; 3:17; మలాకీ 4:6లను చూడు). "కడపటి ఆదాము" కథ (మత్తయి 1:1; 1 కొరింథీయులకు 15:45) "శాపము లేని" స్థితిలో ముగిస్తుంది (ప్రకటన 22:3; KJV). మొదటి ఆదాము మరణాన్ని లోకంలోనికి తెచ్చాడు, "కడపటి ఆదాము" జీవాన్ని తెచ్చాడు. మొదటి ఆదామును వెంబడించి నీవు చావవచ్చు – లేదా "చివరి ఆదామును" నీవు వెంబడించి జీవించవచ్చు.

ఈ లేఖన భాగానికి చర్చనీయాంశం "జీవమా మరణమా?" అని చెప్పవచ్చు. కోరుకొనడం నీది. భౌతిక మరణానికి సంబంధించి నీకు ఏ విధమైన కోరుకొనడం లేదు. ఎందుకంటే, "మనుష్యులు ఒక్కసారే మృతిపొందవలెనని నియమింపబడెను" (హెబ్రీయులకు 9:27); అయితే ఆత్మ సంబంధమైన మరణానికి సంబంధించి నీకు యిష్టం ఉంటుంది. "పాపములవలనను అపరాధములవలనను నీవు చావవచ్చు" (ఎఫెసీయులకు 2:1), లేదా "క్రీస్తుతో నీవు జీవించవచ్చు" (5 వచనం). అదే విధంగా, భౌతిక జీవితాన్ని గురించి నీవు కోరుకునే అవకాశం నీకు లేదు; అంటే జన్మించాలని నీవు కోరుకోలేదు. ఏదియెలాగున్నా, ఆత్మ సంబంధమైన జీవితానికి సంబంధించి నీకు కోరుకునే అవకాశముంది. "జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును" ప్రభువు వచ్చారు (యోహాను 10:10) – నీవు దాన్ని అంగీకరించవచ్చు, నిరాకరించవచ్చు. జీవాన్నో, మరణాన్నో? కోరుకునేది నీవే.

## సువార్తికులకు, ఉపదేశకులకు నోట్సు

ఈ ప్రసంగాన్ని ఉపయోగించడంలో, "విశ్వాసమునకు విధేయులగుటవలన" నీ శ్రోతలు జీవాన్ని "కోరుకొనేలా" నీవు వారికి చెప్పవచ్చు (1:5; 16:26; 1:16; 10:9, 10; 6:3–6; 12:1లను చూడు). "జీవమా మరణమా? కోరుకునేది నీ వంతు" అనేది దీనికి మరొక శీర్షిక.

సూచనలు

[1]ఈ పాఠానికి మెయిన్ హెడ్డింగ్స్ John R. W. Stott, *The Message of Romans: God's Good News for the World,* The Bible Speaks Today series (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1994), 149, 154, 156. [2]Chrysostom *Homilies on the Epistle to the Romans* Homily 10. [3]నేటి "పండితులైన" సందేహవాదులవలె కాక, ఆదామును గూర్చిన ఆదికాండపు పఠనం యొక్క చారిత్రకతను పౌలు నమ్మాడు. [4]W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1985), 149. [5]Adapted from David F. Burgess, comp., *Encyclopedia of Sermon Illustrations* (St. Louis: Concordia Publishing House, 1988), 57-58. [6]మూల వాక్యంలోని మరణం భౌతిక మరణమని నమ్మేవారు అది ఒక పాపము యొక్క ఫలితమని నొక్కి చెప్పుతారు. "అందరు పాపము చేసిరి" అనే సందర్భానికి మాటలు సరిపోవాలంటే, ఆదాము పాపము చేసినప్పుడు తన సంతతివారందరు పాపం చేశారనే అర్థమైయుండాలని వారు నమ్ముతారు. దైవ ప్రేరేపితులైన రచయితలు ఈలాటి రీజనింగ్‌ను కొన్నిసార్లు ఉపయోగించారు. హెబ్రీయులకు 7:9, 10 చూడు, అతని జన్మకు ముందుగానే లేవీ మెల్కీసెదెకునకు దశమాంశము చెల్లించినట్టు ఆ రచయిత అన్నాడు – ఎందుకంటె లేవీ యొక్క

ముత్తాత అబ్రాహాము మెల్కీసెదెకునకు దశమాంశమిచ్చాడు. [7]రోమా 3:23లో వలె, బాధ్యతగల వ్యక్తులు పౌలు మనస్సులో ఉన్నట్టు గ్రహింపబడింది. [8]లేఖన భాగమంతటిలో "మరణము" అనేది భౌతిక మరణంగా మనం తీసికొంటే, 13వ వచనంలోని పౌలు పాయింటు ఈ క్రింది విధంగా ఉంటుంది: వ్యక్తిగత పాపానికి భౌతిక మరణము శిక్షయై ఉన్నట్టయితే, మోషే ధర్మశాస్త్రమియ్యబడక ముందు ఎవడును చచ్చియుండేవాడు కాదు. [9]"ఆదాము అతిక్రమమును పోలి పాపము చేయనివారు" శిశువులైయుండాలి. [10]"అపరాధము" అనేది తరచుగా (*parabasis*) "నేరముగా" తర్జుమా చేయబడింది. ఈ పుస్తకములో ముందుగా "విపత్తునుండి విజయంవరకు" అనేదానిలో ఈ గ్రీకు పదం చర్చించబడింది.

[11]హంతకుడు చంపబడాలని దేవుడు ఆదేశించాడు (ఆదికాండము 9:6), "అదంతయు మరణ చట్టంలో చేర్చిన చట్టమేదియు లేదు" (J. W. McGarvey and Phillip Y. Pendleton, *Thessalonians, Corinthians, Galatians and Romans* [Cincinnati: Standard Publishing, n.d.], 335). [12]F. F. Bruce, *The Letter of Paul to the Romans,* The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1985), 124. [13]Vine, 202; *The Analytical Greek Lexicon* (London: Samuel Bagster & Sons, 1971), 411. [14]నీ శ్రోతలకు తెలిసిన ఉదాహరణను ఉపయోగించు. [15]"విపత్తునుండి విజయంవరకులో" చర్చించబడినది కొన్నిసార్లు "అపరాధము." అది ప్రాథమిక అర్థంతో వేరైన పదం (*paraptoma*) వాడబడింది. దానికి క్రియా రూపము (*parapipto*) అంటే, "పడిపోవుట [*pipto*] [*para*] నుండి దూరముగా పడిపోవుట." [16]McGarvey and Pendleton, 336. [17]Vine, 264. [18]Ibid., 119. [19]"భౌతికమైన మరణము మాత్రమే" అనే భావము గలవారు "శిక్షావిధి" అనగానే కేవలం భౌతికంగా చావడానికి శిక్ష విధింపబడ్డారని సూచిస్తారు. [20]ముందుగా గుర్తించినట్టే, ఒక మినహాయింపు హనోకు. మరొకరు ఏలీయా. ప్రభువు ప్రత్యక్షమయ్యే సమయంలో భౌతికంగా జీవించుతున్నవారు.

[21]Moses E. Lard, *Commentary on Paul's Letter to Romans* (Lexington, Ky.: N.p., 1875; reprint, Delight, Ark.: Gospel Light Publishing Co., n.d.), 167. [22]"భౌతిక మరణం మాత్రమే" అనేవారు, భౌతిక మరణ తీర్పును త్రిప్పివేయుట అనేది "నీతిమంతులుగా తీర్చబడుటను" సూచిస్తాడు. [23]McGarvey and Pendleton, 338. [24]"ఒక అపరాధమువలన" అని గ్రీకు పదాన్ని తర్జుమా చేయవచ్చు.